స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పారబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమ్యుటియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో
తెలంగాణ భేష్
మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హా సెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

ఖలీల్ కుటుంబానికి మాజీ మంత్రుల పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ మంత్రులు

జడ్చర్ల, నవంబర్ 26 : జడ్చర్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అస్లాం తండ్రి ఖలీల్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం జడ్చర్లలోని ఖలీల్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఖలీల్ మృతికి గల కారణాలను అతని కుమారుడు అస్లాంను అడిగి తెలుసుకున్నారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకుడు

బీఆర్ఎస్‌లో చేరిన యువకుడితో మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, నవంబర్ 26 : మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో మక్తల్ మున్సిపాలిటీలోని మూడో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బండారి ఆనంద్ మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యువకుడికి బీఆర్ఎస్ పార్టీ కండువా వెసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొత్త శ్రీనివాస్ గుప్తా, మాగనూరు మండలాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మక్తల్ పట్టణాధ్యక్షుడు చిన్న హనుమంతు, నాయకులు ఈశ్వర్ యాదవ్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

కలెక్టర్, ఆర్డీవో ఎందుకు రాలేదు..?

ఆందోళన చేస్తున్న నాయకులు

మక్తల్, నవంబర్ 26 : మాగనూరు జెడ్పీహెచ్ఎస్‌లో మరోసారి ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు మక్తల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతుంటే కలెక్టర్, ఆర్డీవోలు దవాఖానకు ఎందుకు రాలేదని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ప్రశ్నించారు. వారం గడవక ముందే మాగనూరు పాఠశాలలో మరోసారి ఫుడ్ పాయిజన్ కావడం 30 మంది విద్యార్థులు దవాఖాన పాలవ్వడం దారుణం అన్నారు. విద్యార్థులను పరామర్శించడానికి కలెక్టర్, ఆర్డీవో వస్తున్నారని ఎదురు చూసినా వారు రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పీడీఎస్‌యూ నాయకులు దవాఖాన ఎందుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నేత భాస్కర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు వారంలో రెండు సార్లు అస్వస్థతకు గురైతే జిల్లా యంత్రాంగం సమస్యను పరిష్కరించాల్సింది పోయి విద్యార్థులపైన రుద్దడం ఏంటని ప్రశ్నించారు. సంబంధిత జిల్లా అధికారులు పాఠశాలలో ఎందుకు ఫుడ్ పాయిజన్ అవుతుందనే విషయంపై కమిటీ వేసి పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఇద్దరు చిన్నారులతో కలిసి చెరువులో దూకి తల్లి ఆత్మహత్య

నఫీజ,అబీబ్, సనాబేగం(ఫైల్)

వనపర్తి టౌన్, నవంబర్ 26 : ఇద్దరు చిన్నారులతో కలిసి తల్లి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గణేశ్‌నగర్ కాలనీకి చెందిన నిరంజన్ సతీమణి నఫీజ (35), చిన్నారులు ఎండీ అబీబ్ (6), మరో చిన్నారి సనాబేగం(4) ముగ్గురు తాళ్ల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. చెరువులోకి రోజువారీగా గాలలతో చేపలు పట్టేవారు మృతదేహాలు తేలి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారని, ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాలను వెలికితీసి దవాఖానకు తరలించి పంచనామా నిర్వహించామన్నారు. కుటుంబ సమస్యల వల్లే నఫీజ పిల్లలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చని ఎస్సై అనుమానం వ్యక్తం చేశారు. కాగా మృతి చెందిన చిన్నారులు అబీబ్, సనాబేగం సీవీ రామన్ పాఠశాలలో చదువుతున్నారు. మరో చిన్నారి తండ్రి వద్ద ఇంటిలోనే ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం సొంతూరులో నిర్బంధం మధ్య
మాజీ సర్పంచ్ అంత్యక్రియలు దురదృష్టకరం

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు**

సాయిరెడ్డి అంత్యక్రియల ఫొటోను చూపిస్తున్న గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : సీఎం రేవంత్‌రెడ్డి సొంతూరైన కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి అంత్యక్రియలు పోలీస్ నిర్బంధం మధ్య జరగడం దురదృష్టకరమని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోకి ఆత్మబలిదానం చేసుకుంటే అప్పుడున్నది ఆంధ్రా ప్రభుత్వమైనప్పటికీ ఎవరికి భయపడకుండా వెరవకుండా తాను పుట్టిన గ్రామంలో అంత్యక్రియలు స్వేచ్ఛగా నిర్వహించుకునే వాళ్లం. కానీ ఇప్పుడు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పుట్టిన సొంతూరు కొండారెడ్డిపల్లిలో సాయిరెడ్డి అనే పెద్దమనిషి మాజీ సర్పంచ్, రెండు పర్యాయాలు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్‌గా గెలుపొందిన వ్యక్తి మరణిస్తే స్వేచ్ఛగా అంత్యక్రియలు నిర్వహించుకోలేని పరిస్థితి దాపురించిందన్నారు. పాడే తీసుకెళ్లే క్రమంలో దారిలేక ఇరుకు రోడ్డులోనే బంధువులు, కుటుంబ సభ్యులు పాడే మోస్తూ అంతిమయాత్ర చేసిన('నమస్తే తెలంగాణ' దినపత్రికలో వచ్చిన) ఫొటోను చూపిస్తే గువ్వల మండిపడ్డారు. ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై నిస్వార్థంగా గ్రామాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసిన టువంటి సాయిరెడ్డి తన ఇంటికే దారి కోల్పోవడంతో ఈదుస్థితి ఏర్పండిందన్నారు. తన ఇంటికి అడ్డంగా గోడ కట్టేందుకు తీసిన గోతిలో భార్యాభర్తలు కూర్చొని నిరసన తెలిపినా కనికరం లేకుండా కక్షసాధింపుగా గోడ కట్టడడంతో సాయిరెడ్డి ఇంటికి దారి లేకుండా పోయిందన్నారు. వారి ఆగడాలను ఎదుర్కోలేక చివరకు వారు తీసిన పునాదిలోనే సమాధి అయ్యే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. పదేండ్ల టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధైర్యంగా ఉద్యమం కోసం పోరాడిన తీరు, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను గుర్తు చేసేందుకు ఈ విషయాన్ని తెలియజెబుతున్నారన్నారు. సాయిరెడ్డి అంతిమయాత్రకు అందరి ప్రజాప్రతినిధులను రానివ్వకుండా కట్టడి చేశారని, కనీసం మీడియాను కూడా రానివ్వకుండా పోలీస్ నిర్బంధంలో సాయిరెడ్డి అంతిమయాత్ర, అంత్యక్రియలు జరిగాయన్నారు. పేపర్‌లో వచ్చిన ఫొటోను గమనిస్తే కొండారెడ్డిపల్లిలో ఎలాంటి పరిస్థితి సాయిరెడ్డి కుటుంబానికి ఎదురైదనేది అర్థమవుతుందన్నారు. మీడియాను రానివ్వకుంటే ఎవరో తీసిన ఫొటోనే పేపర్లలో ప్రచురించేందుకు దిక్కయ్యిందన్నారు. గ్రామానికి సేవ చేసిన వ్యక్తి మరణిస్తే స్వేచ్ఛగా అంత్యక్రియలు నిర్వహించుకోకుండా పోలీస్ వలయంలో నిర్బంధంగా చేపట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ముఖ్యమంత్రి కానీ, వారి నాయకులు కానీ పేపర్‌లో వచ్చిన ఈ ఫొటోకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ : కేసు నమోదు

జడ్చర్ల, నవంబర్ 26 : మండలంలోని మాచారం గ్రామానికి చెందిన మేకల మల్లేశ్ ఇంట్లో మంగళవారం చోరీ జరిగినట్లు ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు. గ్రామానికి చెందిన మల్లేశ్ పొలం దగ్గరకు వెళ్లాడు. మధ్యాహ్నం మల్లేశ్ ఇంటి పక్కన ఉండే లక్ష్మీదేవి ఫోన్ చేసి మీ ఇంటి తలుపులు తెరుచుకుని ఉన్నాయని.. ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పారిపోయారని చెప్పింది. దీంతో మల్లేశ్ ఇంటికి వచ్చి చూడగా బీరువాలోని 3 తులాల పుస్తెలతాడు, 3 మాసాల కమ్మలు, 3 మాసాల మ్యాట్నీలు, 6 బంగారు ఉంగరాలు (తులం), 20 తులాల వెండి కాళ్ల పట్టీలు, నగదు చోరీ అయినట్లు గుర్తించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

జడ్చర్ల, నవంబర్ 26 : బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని మల్లెబోయిన్‌పల్లి సమీపంలో చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు.. ఖిల్లాఘణపురానికి చెందిన ఆంజనేయులు ఉల్లినారు వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో జడ్చర్లకు వచ్చి సోమవారం రాత్రి తిరిగి గ్రామానికి మోపెడ్‌పై వెళ్తుండగా పెట్రోల్ కోసం మల్లెబోయిన్‌పల్లి శివారులోని పెట్రోల్‌బంక్ వద్దకు వెళ్లేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ సమయంలో హైదరాబాద్ నుంచి కర్నూల్‌వైపు వెళ్తున్న బస్సు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుమార్తె అఖిల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

బస్సు కోసం విద్యార్థుల నిరసన

నిరసన తెలుపుతున్న విద్యార్థులు

గద్వాల రూరల్, నవంబర్ 26 : ఆర్టీసీ బస్సు ఆపడం లేదంటూ జోగుళాంబ గద్వాల జిల్లా మండలంలోని జిల్లెడిబండలో మంగళవారం విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. సమయానికి ఆర్టీసీ బస్సులు రాకపోవడమే కాకుండా వచ్చిన బస్సులు కూడా ఆపకపోవడంతో నిత్యం ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గత్యంతరం లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తుండగా, ఎప్పుడే ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. ప్రతిరోజూ పాఠశాలకు లేటుగా వస్తుండడంతో హాజరు శాతం తక్కువ కావడంతో పరీక్షలు రాయడానికి అర్హత కోల్పోతున్నామన్నారు. జిల్లెడబండ, మర్లపల్లి, సంగాల గ్రామాల్లో బస్సులు ఆపడం లేదని, అధికారులు స్పందించి బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గృహజ్యోతి సబ్సిడీపై సిబ్బందితో వాగ్వివాదం

అయిజ, నవంబర్ 26 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకంలో గ్యాస్ సబ్సిడీ బ్యాంక్‌లో జమ కావడంలేదని గ్యాస్ వినియోగదారులు పట్టణంలోని లక్ష్మీశ్రీనివాస గ్యాస్ సి బ్బందితో వాగ్వాదానికి దిగారు. మంగళవారం పట్టణంలోని గ్యాస్ ఏజన్సీ కార్యాలయంలో సి బ్బందితో సబ్సిడీపై జమ కావడంలేదని వినియోగదారులు సిబ్బందిని ప్రశ్నించిన వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంలో భాగంగా తమకు రూ.500 మినహాయిస్తూ జమ కావాల్సిన సబ్సిడీ పడకపోవడంతో ఎవరిని అడగాలో తెలియడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీ బదిలీ మా పరిధిలో లేదని, సబ్సిడీ విషయమై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను సంప్రదిస్తే సబ్సిడీ గురించి పూర్తిగా తెలుస్తుందని వివరించారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిర్లామందిర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జేడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
PRASADS ప్రసాద్ - ఎస్.టి.ఆర్.స్క్వేర్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR సంపత్‌లలిమూల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇన్‌ఆర్బిమూల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్షస్ మూల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR పెవిలన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
సుదర్శన్ 35 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.55,4.30,11.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
INOX సుధ ఎ/సి - శాలిబండ 4.00PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX పత్వవెక్షిప్ మూల్ - కవాడిగూడ 1.00,7.15
జెమిని ఎ/సి - వరంగల్ 11.25,5.00,10.45
తిరుమల ఎ/సి - ఖమ్మం 1.35,10.50 PM
ఏషియన్ ప్లాటినమ్ - కరీంనగర్ 11.00,7.30,10.55
రాజేష్ ఎ/సి - గోదావరిఖని 10.00,4.45,7.25
వెంకటేశ్వర - దేవరకొండ 10.05,4.05,11.00
పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి 1.10,7.40,11.10 PM
శ్రీనివాస ఎ/సి - మహబూబాబాద్ 11.00,4.05,7.40
సత్యనారాయణ - నిజామాబాద్ 11.00,7.30,10.15
విష్ణోస్ పిసిప్లెక్స్ - మిర్యాలగూడ 11.00,4.30,7.30,10.30
లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్ 10.00,1.10,4.30,7.45,9.45,11.00
లక్ష్మీ - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాళ్ళూరి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,